Regd. No. [illegible]

మాగ్రంథాలు
[illegible] విషాదము
వెల [illegible]
[illegible]
వెల [illegible]
గోలకొండ పత్రికాలయము.

గోలకొండపత్రిక

100 పుస్తక ములకు
రూ॥ 10 మాత్రమే
రాజకీయగ్రంథములు
ప్రతి పుస్తకము ఒక్క అణా
మాడరన్ బుక్ డిపో
సుల్తాను బజారు

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ [illegible] స్వభాను శ్రావణ శు॥ ౧౧ [illegible] గురువారము ● సంచిక ౬౫

సిసిలీ యుద్ధము సమాప్తమైనది

జర్మను సేనలు ఇటలీలోకి పారిపోవుచున్నవి

ఆగస్టు [illegible] తేదులలో నానా కేంద్రములనుండి ప్రకటితమైన యుద్ధసమాచారముల సంక్షిప్త [illegible] చేసినాము.

సిసిలీ

సిసిలీలో బ్రిటిషు సేన [illegible] కాటేనియా [illegible] [illegible] వాయువ్యమునందున్న [illegible] [illegible] [illegible] ఆక్రమించి [illegible] [illegible] ఫ్రాన్సి [illegible] పట్టణములు కూడ [illegible] వశమైనవి.

అమెరికా సేనలు [illegible] జర్మను సేనలతో ఒక [illegible] [illegible] పెద్ద [illegible] [illegible] పోయినవి.

ఫ్రాన్సి బ్రిటిషువారు [illegible] జర్మనులు [illegible] పారిపోవుచున్న [illegible] ఇప్పుడు [illegible] జర్మను సేనలు [illegible] రాత్రి [illegible] మిత్రమండలి సేన [illegible] [illegible].

సిసిలీ ఉత్తరముగ సముద్రమునుండి అమెరికా [illegible] సముద్రమునుండి బ్రిటిషు [illegible] జర్మను సిసిలీనుండి [illegible] [illegible] యుద్ధసామగ్రులను సేనలను ఇటలీలోకి [illegible] దెబ్బలను వేయుచుండ బ్రిటిషు విమానాలు [illegible] వేయుచున్నవి జర్మను [illegible] తవరకు సేనలను యుద్ధసామగ్రులను ఇటలీలోకి చేరవేయుచున్నారు

సిసిలీలో ముఖ్యమైనవి నానా [illegible] [illegible] బ్రిటిషుమిత్రమండలివారలకు చిక్కినవి.

సిసిలీలో భారతదేశమునుండి పంజాబీయ సేనలు, రాజపుత్రసేనలు, పఠానుసేనలు, [illegible] పోరాటములో [illegible] ఇప్పుడే అధికారులు [illegible] [illegible].

అగస్టు [illegible] తేదిన [illegible] సిసిలీలోని [illegible] అమెరికా సంయుక్త రాజ్యమువారి నౌకాదళములను [illegible] ఆక్రమించినవి. [illegible] జర్మను సేనలు [illegible] వెళ్ళిపోయినవి. [illegible] ఇటాలీయ సైనికులను [illegible] సిసిలీలో బ్రిటిషువారి సేన [illegible] ఆక్రమించినది. [illegible] సిసిలీ [illegible] సమీపములోనున్న [illegible] ఉత్తరమున [illegible] పట్టణములను కూడ ఆక్రమించినవి. [illegible] పర్వతప్రాంత ప్రదేశము [illegible] బ్రిటిషుమిత్రమండలి సేనలు ఆక్రమించియున్నవి అక్కడి జర్మను [illegible] మిత్రమండలివారివశమైనది.

బ్రిటిషువారిసేనలు ఇప్పుడు [illegible] తూర్పునను పశ్చిమమునను ఉత్తరముఖముగా నడచిపోవుచున్నవి. [illegible] సిసిలీయుద్ధము ముగిసినది, మేము గెలిచినాము, అని చెప్పిరి.

ఇటలీ

ఇటలీలో బడాగ్లియోగారి ప్రభుత్వము బ్రిటిషు మిత్రమండలివారు సూచించిన సంధిషరతులు [illegible] సంతృప్తికరముగ లేవనుచు, యుద్ధము సాగించుచుండుటకే నిశ్చయించుకొనినట్లు ఒకవార్త వచ్చినది. కాని ఇటలీలో అనేకపట్టణములయందు జనులు గుంపులుగా [illegible] బడాగ్లియోగారు అధికారమునుండి తొలగిపోవలెననియు, యువరాజగు ఉంబర్టోవారి స్థానమున చేరవలెననియు విక్టర్ ఇమాన్యుయల్ రాజుగారు అధికారమును వదలిపెట్టవలెననియు గోలలు పెట్టుచున్నారు. ఇటలీలోని సోషలిస్టుపక్షము మున్నగు కొన్ని రాజకీయ పక్షముల ప్రతినిధులును, మరికొందరు పలుకుబడి గలవారలును, జాయిందేసిన బడాగ్లియోగారికి ఒక పత్రమునిచ్చి [illegible]. ఆయనలో బడాగ్లియోగారు ఆలస్యముచేయక తొందరగా బ్రిటిషుమిత్రమండలి వారితో [illegible] సంధిని చేసికొనుట [illegible] ఇటాలీయ సోషలిస్టు పార్టీవారు ఇప్పటి బడాగ్లియోగారి పరిపాలన ముసోలినీమాత్రము తొలగిపోయినట్టి ఫాసిస్టు ప్రభుత్వమనుచు, ఈ పరిపాలనను [illegible] ప్రతికూలురైన [illegible] దేశమంతటను ఒక్కసారి సమ్మెలు ప్రారంభించవలసినదని ప్రచారము చేయుచున్నారు.

ఇటలీరాజు విక్టర్ ఇమాన్యుయల్ గారు ఇట్లే అంతయు శత్రువుయొక్క ముట్టడిలో [illegible] చవలెనని అజ్ఞను [illegible] గజెటులో ప్రకటింపజేసినారు. ఈ [illegible] ఆగస్టు [illegible] తేదినుండి అమలులోకి రాగలదు.

రోమ్‌నగరము మిలిటరీలేనినగరమని ప్రకటన చేయించుటకై రాయబారములు జరుగుచున్నవట.

ఇటలీఉత్తరమున, ఎక్కువగా లాంబార్డీ, వెనిస [illegible] పట్టణములలో సైనికసన్నాహములు జరుగుచున్నవి ఈరెండు రాష్ట్రములలో జర్మను సేనలు ఎక్కువగా చేరియున్నవి. అందువల్ల ఇక్కడ జర్మను సేనలు ఇటలీలోకి అడుగుపెట్టు బ్రిటిషు సేనలను గట్టిగా ప్రతిఘటించవచ్చు ననుకొనబడుచున్నది. జర్మనులు ఎక్కువగా ఇటలీలోకి సేనలను చేర్చుచున్నారట. ఇప్పుడు జర్మను సైనికాధి ప్రతినిధులు రోమ్‌నగరములో బడాగ్లియోగారి ప్రభుత్వముతో రాయబారములు జరుపుచున్నారట. ఇటలీని బ్రిటిషుమిత్రమండలివారు ఆక్రమించుకొని, [illegible] [illegible] చేసికొని జర్మనీమీదికి దండయాత్రచేయుటకై దానిని ఉపయోగించుకొనగలరని జర్మనులభయము [illegible] ఇటలీప్రభుత్వము అభయమిచ్చినచో ఇటలీనుండి జర్మనుసేనలను తొలగించెదమని జర్మను ప్రతినిధులు ఇటలీ ప్రభుత్వమువారితో తెల్పుచున్నారు బాల్కనుల నుండియు, ఫ్రాన్సునుండి యు ఇటాలీయ సేనలను పంపించివేయుటనుగురించియు, జర్మనీనుండి ఇటాలీయ కార్మికులను పంపించివేయుటనుగురించియు, జర్మనీనుండి ఇటాలీయ కార్మికులను పంపించివేయుటనుగురించియు ఆజర్మను ప్రతినిధులు ఇటాలీయ ప్రభుత్వముతో ఆలోచించుచున్నారట.

ఆగస్టు [illegible] తేది రాత్రి ఇటలీలోని మిలాన్, ట్యూరిన్, జినోవా పట్టణములపై బ్రిటిషువారి విమానాలు దాడులనుచేసినవి అందుచే చాలనష్టము ఇటలీకి కలిగినట్లు ఇటాలీయులే ఒప్పుకొనినారు.

బంగ్లా విక్రయమునకు

హైదరగూడాలో [illegible] సైన తోటతోచేర్చి [illegible] బిగాలు [illegible] రెండంతస్తుల క్రొత్త బంగ్లా. అన్నివసతులుకలది

విక్రయింపబడును.

మేనేజరు

కొత్తపేట్ టూరిస్టు హోం

సెంట్రల్ బ్యాంకుఎదుట

షాహెరాహె ఉస్మాని

శ్రీ రామాచారిగారి ప్రహసనము

రాజమండ్రి వాస్తవ్యులగు శ్రీ రామాచారిగారు హైదరాబాదునగరములో శ్రీ-కృ-దే భాషానిలయములో శనివారమునాడు తెనుగులో హాస్యమునుగూర్చి యుపన్యసించిరి-ఆనాడే సుప్రసిద్ధనట శేఖరులగు శ్రీ కనకలింగేశ్వరరావు బి-ఏ-బి-ఎల్ గారుచ్చూ అచ్చటనాటకాలనుగూర్చి యుపన్యసించిరి. హైదరాబాదులోకూడా తెనుగువారు బాగానేయున్నారని వారుతమసంతోషమును వెలిబుచ్చిరి తెనుగులోసుప్రసిద్ధకవులు వ్రాసిననాటకాలుకొన్ని చరిత్రకవిరుద్ధముగానున్నవని నిరూపించిరి-శ్రీ రామాచారిగారు తెనుగులో మంచి ప్రహసనములు లేకపోవుటనుగూర్చి తెలుపుచు ఉన్నవాటిలో కన్యాశుల్కము శ్రేష్ఠమని యీ తెనుగుప్రహసనాలను శ్రీ భమిడిపాటివారు, [illegible] అవధానులు, విశ్వనాథకవిగారు కొన్ని మంచి హాస్యరంగాలను వ్రాసినారనియు తెలుపుచు హాస్యమననేమి ఏయేసందర్భాలలో అది యుత్పత్తి యగును అను విషయాన్ని స్పష్టపరిచిరి-

మరునాడు ఆదివారమురాత్రి [illegible] గంటలనుండి [illegible] హాస్టలులో కొన్నిహాస్యరంగములను ప్రదర్శించిరి-వారికోనివిశేషమేమున వేషాలకు ఎక్కువపరికరాలులేవు. [illegible] టకెట్లు పెట్టి వసూలుచేయుటలేదు. నలుగురుస్థానిక అభినయులను జతచేసుకొని [illegible] దినాలలో వారికి నేర్పి ప్రదర్శింతురు-వారివే ప్రధాన పాత్రలన్ని, అందుచేత వారిఅభినయాన్ని జనులు చూచుచున్నారు. [illegible] గిరీశంపాత్రను [illegible] ఇంతే అనునాటకములోని ప్రధానపాత్రను, ప్రదర్శించి [illegible] అభినయం [illegible]. ఏమాత్రము [illegible] తమముఖముపై నవ్వుచిహ్నాలు కానరావు-ప్రేక్షకులు మారుబిగబడినవ్వుదురు- [illegible] టాకీలలో హాస్యరసప్రధానపాత్రలనుధరించి ఆత్యుత్తమముగానటించి నటించినకథకు వన్నెతెగలిగినవారు. తెనుగుటాకీలవారు వీరినితప్పకుండా "బుక్"చేసుకోవలెను-వీరిలో సమయస్ఫూర్తి, సొంతకల్పనలు బాగాకలవు. అందుచేత వీరు పిహ్లాదకు బదులు కొంత వికలాసకి మెరుగుపెట్టగలనిపుణులు వీరి నటనాకౌశలమును టాకీలవారింకను గుర్తించకుండిన అదివారిలోపమే.

ఆంధ్రభవన నిర్మాణకమిటీ

(స్వ-వి) [illegible] సహాదేవరు[illegible].

పైకమిటీవంటి శ్రీ యుత మాడపాటి హనుమంతరావు గారి పేరట [illegible] నాయుమల్ బెంకులో మహాసభలో వసూలుకాబడిన నగదుపైకమును జమకట్టించబడినది. కట్టించినమొత్తం రూపాయలు, [illegible] మొత్తము రూ. [illegible] లు. అందరికి ఉత్తరాలు వ్రాయబడినవి రసీదుపుస్తకములు [illegible] అమ్మవేయించుచున్నారు [illegible] [illegible] అధ్యక్షులవారి [illegible] ప్రతినిధులు [illegible], గోపాల్ రెడ్డిగార్లు [illegible] జిల్లా పర్యటనము [illegible] భవననిధికి [illegible] చేయుటకై వెళ్ళుచున్నారు.

అనంతగిరి క్షయచికిత్సాలయ శంకుస్థాపనోత్సవకాలములో పాములో [illegible] పత్రిక ఒకటి [illegible] (రాగివి వెండివి) ఘ-వ. వీరారెడ్డి [illegible] రాజు గారువేసిరి.

* *

[illegible] నెలకు హైదరాబాదులోఇచ్చిన చక్కెర [illegible] ౧- [illegible]

* *

హైదరాబాదు [illegible] సత్యాగ్రహం [illegible] బాకీలకు ప్రస్తుతకాలానికి ఇమ్మన్నారని తెలుసుకొనిరి. వారిచిసాధారణ బందిలనుండి వేరుగానుంచినారనియు తెలుసుకొనిరి.

* *

కృష్ణస్వామి [illegible] గారు [illegible] పట్టుపడిలో [illegible] వారరుపనిచి [illegible] యథేచ్ఛము [illegible] వలెనన్నారు

* *

రాయచూరువద్దకృష్ణాపై వంతెనను హైదరాబాదుప్రభుత్వమువారు [illegible] లక్షల [illegible] వెలపెట్టి పూర్తిచేసినారు దానికిని రాజేజోగీ [illegible] నామకరణంచేసినారు. దానిప్రారంభోత్సవమును ఘ-ఘ-వ-నిజాంగారు ఇంతలోచేయనున్నారు. హైదరాబాదునుండి బెంగుళూరువరకు మోటారులో ఆగకుండా యీ వారధిద్వారా ఇకముందు పోవచ్చును.

* *

హైదరాబాదుకు ఈసెలకుగాను [illegible] లక్షల గజముల [illegible] పంపబడినది

* *

[illegible] ఆగస్టునాడు అనంతగిరిలో క్షయచికిత్సాలయ ప్రారంభోత్సవమును ఘ. వ. బీరారుయువరాజుగారు చేసిరి [illegible] వైద్యశాఖాధికారులు ఒకవిన్నపత్రమర్పించిరి దానికి శ్రీవారు జవాబిచ్చుచు [illegible] గారు తలపెట్టిన భారతదేశమంతటి [illegible] దొరకటియు ఈరాష్ట్రానికి ఇదిచాలా అవసరమనియు ఈకార్యములో శ్రద్ధవహించిన వైద్యశాఖ పరిపాలనను [illegible] -

*

హైదరాబాదుచుట్టూ కొన్నిగ్రామాలలో [illegible] వ్యాపించినది. [illegible] ఉచితముగా [illegible] వచ్చును.

* *

చాదరఘాటు హైస్కూలు కాలేజీగా మార్చినది. ఇంటర్ తరగతి ప్రారంభమైనది. అందు తెనుగు సంస్కృతం నేర్పుతున్నారు. కన్నడంకూడా నేర్పుదురు. అనగా [illegible] చదివేవారికి నేర్పుదురు. తెనుగులోనాకు ఒక ఎం-ఏ. పట్టాపైనాడు.

* *

ఖాన్ బహద్దర్ [illegible] గారికి [illegible] దొరికినందుకు [illegible] [illegible] దానముగాప ఓవేసినారు.

గోలకొండపత్రిక

స్వభాను సం॥ శ్రావణ శు ౧౧ గురువారము

తిలకు స్మారకం

లోకమాన్య బాలగంగాధర తిలకు గారు ఆధునిక భారతీయులలో మహాత్మగాంధీ తర్వాత ప్రజలలో నిర్మకుట చక్రవర్తిగా పరిగణింపబడి యుండినట్టి వారు. వారు రాజకీయ రంగములలో పని చేసిరి, ఆరేండ్ల జెయిలు శిక్ష మొకటి సారి పొందినప్పుడు అఖిలభారత ఖ్యాతి నిపొందిరి. మరొకమారు జెయిలు శిక్ష పొందవలసి జగద్విఖ్యాతులైరి. జెయిళ్లలోని మహాత్మ్య మట్టిది. ప్రపంచమునకు భావస్వాతంత్ర్యము, ప్రజా ప్రాథమిక స్వత్వ స్వాతంత్ర్యము కలుగుటకై ప్రతిదేశమునందు ప్రతికాలమునందును కొందరు మహాపురుషులు తమ సర్వస్వమును, తమ ధనమును, ఆరోగ్యమును, ఆయాయుమును, మానమును, తుదకు ప్రాణములను పోగొట్టుకొనిరి. కాని ప్రపంచము గ్రుడ్డిదికాదు. ఏయేవ్యక్తులు లోకకల్యాణమునకై త్యాగములను చేసిరో అట్టివ్యక్తులను చిరస్థాయిగా స్మరించుచున్నది. సోక్రటీసును, బ్రూనోను, లూథరును, గ్యాలిలియోను, రూసో వాల్టేరను, లెనిన్ గారిబాల్డీలను, మాజ్జిని మాక్స్వినీ డివెలరాలను, ఏవిధముగా మరిచిపోలేదో అదేవిధముగా భారతదేశములో దేశ స్వాతంత్ర్యమునకై జెయిళ్లలో క్రుంగిపోయినట్టి వీరులను భారతదేశము మరువలేదు, మరువదు.

అట్టి ప్రపంచవీరులలో తిలకు లోకమాన్యులొకరు. వారు రాజకీయ రంగమందేగాక విజ్ఞానలోకమందు మహామేధస్సంపన్నులు. వారి సంస్కృతపాండిత్యము అపారము. భారతదేశములో మహామహోపాధ్యాయులు చాలా మందికలరు. కాని విద్వాంసులుంచే ఉపజ్ఞా ప్రతిభ [illegible] తిలకు గారిలో అపూర్వ [illegible] శక్తి సహజముగా ఏర్పడియుండెను. వారు వ్రాసిన నూతన సిద్ధాంతాలు యూరోపు అమెరికా ఖండాలలోని ప్రాచ్యమహా విద్వాంసులను దిగ్భ్రమ నొందజేసెను. లోకఖ్యాతి గాంచిన మాక్సుమూలర్ (మోక్షమూలర్) పండితుడు తిలకుప్రజ్ఞకు ఆశ్చర్యపడెను. ఈవిధముగా తిలకుగారు భారతదేశమునకు ఎన్నోవిధాల సేవచేసినట్టివారు. అట్టి మహాపురుషుడు చనిపోయి చూస్తూ ఉండగానే ఇరువదిమూడు పాతికేండ్లు గడిచిపోయెను. వారు చనిపోయిన సంవత్సరమున హైదరాబాదులో గొప్ప స్మారకసభ చేసిరి. ఆసభలో తిలకుస్మారకనిధిని ఏర్పాటు చేయుటకు చందాలు వేసిరి. దత్తామహాశయులు అప్పుడే యిచ్చివేసిరి. వసూలైన చందాలు దేశభక్త ధర్మవీర బిరుదాంచితులైయుండిన వామన్ నాయకు గారి వద్ద నుంచిరి.

ఇంతవరకైన కథనందరెరుగుదురు. అటుతర్వాతికథ కాస్త తెరచాటుగా కనబడుచున్నది. దాని వెరనవారిలో మా. రా. శ్రీ. మాడపాటి హనుమంతరావు గారొకరని వింటున్నాము. వారున్నూ వా. మురంగరావు జోషీ వకీలు గారున్నూ ఇంకెవ్వరెవ్వరో యిద్దరు ముగ్గురుకలరట పై స్మారకనిధికి (ట్రస్టీలుగా) ధర్మకర్తలుగానున్నారని వింటున్నాము. అందుచేత మనకు (అనగా మాకు మా పాఠకులకు) తెలియని తెరవెనుక ముచ్చట్లను శ్రీ. మాడపాటి వారు బయటపెట్టుదురని కోరుచున్నాము. తిలకునిధి యెంత వసూలయ్యెను. ఎంతవాగ్దత్తమయ్యెను. ఎంతనిలువ శ్రీ. దేశభక్త ధర్మవీరులవారివద్ద నుంచబడెను. వారు దానినెచ్చట దాచిరి. దానికేమైనా వడ్డీవచ్చెనా. ఆసొంత. దానినెట్లు వినియోగము చేయుటకై ద్రవ్యమిచ్చిన దాతలు ద్రవ్యము వసూలు చేసిన కమిటీవారు నిర్ణయించియుండిరి దానికేమి ప్రతిబంధకాలు కలిగెను. ఎందుకుకలిగెను. ఇప్పుడు ఆపైకం అతీగతీ యేమైనట్లు? ఇట్టి ప్రశ్నలకు సమాధానమును చందా లిచ్చినవారికైనా ఇప్పుడైనా ఎవరైన తెలుపవలెను కదా!

మూడుమాసాల క్రిందట తటాలునఒక నోటీసు ఉర్దూపత్రికలలో వచ్చెను. పౌజ్దారీ న్యాయస్థానములలో వామన్ నాయకు గారి కుమారులైన శ్రీధర నాయకుగారు తమకు తిలకు నిధి పైకమున్నూ, ఆదిహిందూ లీగు పైకమున్నూ సుమారు ౧౩౦౦౦రూ॥ సంక్రమించవలెనని దావా చేసినారు. ఎవ్వరైనా ఆక్షేపణ లుంటే రుజువుకావలెను అని ఆనోటీసులో ఉండెను. ఎవ్వరొకరు రుజువైరనియు, విచారణ జరుగుచున్నదనియు వింటిమి. తర్వాత ఏమయ్యెనో ఆ పౌజ్దారీకే యెరుక. మన రాష్ట్రములో పైకమిచ్చే దాతలున్నారు కానిదానిలెక్క సరిగా చెప్పే నేతలే సరిగా కానరారు. ఒక తిలకు ఫండేకాక ఆదిహిందూలీగుఫండుకూడా ౪౦౦౦ రూ॥వరకు శ్రీధర నాయకుగారు తమకు చెందవలెనని కోరినట్లు నోటీసులోనున్నదికదా ఆదిహిందువు లెక్కడున్నారు. వారేమైనా దానిని అడుగుచున్నారా! ఆదిహిందూ సోషల్ సర్వీసు లీగుకు చెందు ఒకవ్యక్తి ఇది నాదికాని పేరు వేసుకొని ఆక్రమించుకొని కూర్చునిఉంటే అడిగే నాథుడే ఈ విశాలమైన హైదరాబాదు రాష్ట్రములో కానరానప్పుడు ఈచిల్లర ౪౦౦౦రూ॥ ఎవ్వరడుగుతారు. శ్రీధర నాయకుగారు పైమొత్తాన్ని ఆయా సంస్థలకు దానిపైవచ్చిన వడ్డీతోసహా యిచ్చుటకై వ్యవహరించుచున్నారా, లేక సర్వంస్వాహా అదంతా నాదేఅని అంటున్నారా స్పష్టముకాలేదు ఆయా సంస్థలకిచ్చి వేయుటకయితే ఆక్షేపకులు మజావగుట యెందులకు? మొత్తానికి రాష్ట్రప్రజలు ఇట్టి విషయాలలో స్తబ్ధత్వమును స్వాభావికమును దాల్చుటండా, ప్రజాద్రవ్యమును ప్రజాసంస్థలకు సక్రమముగా చెందునట్లు ఆందోళనము, వ్యవహారము, చర్య ఏది అవసరమో అదంతా చేయవలెనని సూచించుచున్నాము.

రేడియో వృద్ధి

హైదరాబాదు రేడియో శాఖవారు ఒకసంవత్సరమునకు ఉద్గ్రంథ పుస్తకాన్ని పటాలతో సహా ప్రకటించినారు. [illegible] లున్నవి. రేడియోలోని వృద్ధిని అందు తెలిపినారు. రేడియోశాఖకు లభించిన డైరెక్టరుగారును, వారి సహాయులును చాలా ఉత్తమమైన వారు. డైరెక్టరుగారు స్వయముగా ఉర్దూలో రచయితలు. కాలేజీలో ప్రొఫెసరుగా నుండినట్టివారు. మంచివక్తలు, నిరాడంబరులు. ఉత్తమోత్తమ సుగుణులు. వారి యధీనములో ఆకాశవాణికి మంచి అభివృద్ధికలుగుటలో నేమియు సందేహము లేదు. మరాటీకి ఒకప్రత్యేక స్టేషను కలదు. తెనుగునకు వరంగల్లో స్థాపింతుమన్నారు. చేయలేదు. హైద్రాబాదునుండియే వారానికి రెండుమారులు తడవకు అర్ధగంట మాత్రమే తెనుగు రేడియోకలదు. దానిలోను సంగీతానికి రికార్డు,లేదా అరవవారిచే అరవసంగీతము. అరవములో పాడితేనేమి కన్నడములో పాడితేనేమి, అది కర్ణాటకసంగీతం. ఎవ్వరేమన్ననేమి నిజమునా భాషకన్న దంబులన్న కవిసార్వభౌమునివలె అరవసంగీతాన్నికూడా తెనుగు సంగీతమంటే ఈకాలములో ఎవ్వరున్నూ ఒప్పుకోరు. రేడియోవారు దీనినివదించి మంచి తెనుగు సంగీతకాండ్లు దొరకకుంటే ఉన్నవారినేపిలిచి వారిచేపాడించితే ఆమాత్రమునైనా తెలంగాణావారువిని ఆనందించుతారు కాని అరవ గానం విని ఏమి ఆనందించుతారు అప్పుడప్పుడు అరవపాటల తెనుగు ప్రోగ్రాములో విన్నవారు మావద్ద మొరపెట్టుకొని యుండినందున ఈసందర్భములో ప్రభుత్వానికి తెలుపుకొనుచున్నాము. మరియు ౪౦ లక్షల ఆంధ్రులకు వారానికి ౧గంటప్రోగ్రామేమిటి? ప్రతిదినం ఒక గంట ఉండవలెను, రెండవసూచనయేమనగా రేడియోలో మతంమంత్రాలు ఖురానెషరీఫ్ కాని, భగవద్గీతా "శ్లోక్"కాని ఉండగూడదు. మనకు మతంఎక్కువైంది అందుచేతనే అప్పుడప్పుడు నెత్తులు పగులగొట్టుకొంటున్నాము. మతం (ఇండ్లలో) దేవునిండ్లలో ఉండవలెను. ఒకవేళ ఉండితీరవలెనంటారా హిందువులకు భగవద్గీతా "శ్లోక్" అనుపేరుతో చదివించేశ్లోకాలు వాటిఅర్థాలు సరిపోవు. వారికెన్నివేదగానం వినిపించవలెను. దశోపనిషత్తులనుండి ఏరికూర్చినభాగాలువినిపించి వాటిఅర్థము తలనొప్పికలిగించి అన్యతాంజనం కోరకుండా చెప్పించవలెను. ఈరాష్ట్రములో అరబీఫార్సీ ముల్కీలు లేరుకదా. అరబీఫార్సీ రేడియో ప్రోగ్రాములెందుకు? వాటికెన్నిస్థానమిచ్చినప్పుడు ౧౦లక్షలఆంధ్రులకు ప్రోగ్రాములో ఏస్థానముండవలెనో గమనించండి, కావున ముల్కీ భాషల కెక్కువ ప్రాముఖ్య మియ్యవలెనని కోరుతాము. ఇంగ్లీషుప్రోగ్రా మెవ్వరికొరకు. మన రాష్ట్రములో ఇంగ్లీషు ప్రోగ్రామును ప్రజలుకోరుటలేదు. కావలిస్తే దానికి తెనుగు స్థానమియ్యండి వారానికి ఒక గంటఇయ్యండి. తక్కినవిషయాలన్నీ రేడియోలో పేరుపెట్టరాకుండా ఉత్తమంగాఉన్నవి. ఉర్దూప్రోగ్రాం అత్యుత్తమం. బాలురకు, స్త్రీలకు, అన్ని వర్గాలవారికిన్నీ పనికివచ్చే ప్రోగ్రాము కలదు. దేశాభివృద్ధికవసరముకు మొదలైన ఉపన్యాసాలిప్పించుచున్నారు. ఉపన్యాసాలంటే ఒకమాటజ్ఞాపకంవస్తుంది. రేడియోస్టేషన్ వారు ఒక త్రైమాసిక పత్రికను ఉర్దూ తెనుగు మరాటీ కన్నడములకుగాను ఏర్పాటుచేసి అందు తమ రేడియోలో ఇయ్యబడిన యుపన్యాసాలను వేరు వేరు పత్రికలలో మూడుమాసాల కోమారు ప్రకటించిన వాటికి మంచి విలువ యుండును. ప్రజలు విరివిగా చందాదారులగుదురు. వారికి పైగా లాభముకూడా కలుగును. ఈమా సలహాను అంగీకరింతురనికోరుచున్నాము.

విజ్ఞానవర్ధని

ఇస్పేట్ ఆట

ఇంగ్లీషులోని ప్లేయింగుకార్డులను ఈరాష్ట్రములో ఇస్పేట్ అనుచున్నారు. ఉత్తర సర్కారులో పేక అని దాని ఆటను పేకాటఅని యందురు. అది ఇంగ్లీషు Pack కట్టఅను పదమునుండి ఏర్పడినది. ఈ మహామారిఆటను ఎవరుకనిపెట్టిరి? అని తమవరమున్న విచారించరు. సంస్కృతపండితులు దీనికి చతుర్ముఖ పారాయణమని ముద్దుపేరుపెట్టినారు. ఎందుకంటే దీనిలో నాలుగురంగులున్నవి. ఆరంగులపేరులు మన దేశయులనోళ్లలోపడి రూపాంతరమును పొందినవి. డయమండు అన వజ్రము. దానివలెనుండునని అర్థము. అది డైమాన్ అయినది. తురకములో చౌకోనిఅనగా చతుష్కోణి అంటారు. హార్టుఅంటే హృదయం. అది ఆటీన్ అయినది. తురకములో బాదామి అంటారు. క్లబ్ అంటే గద. అదికళావరు అయినది (ఇంకాకళేబరమకాలేదు) తురకములో ఫూల్ అయినది. [పుష్పమనె నున్నందున] స్పేడ్ అంటే గడ్డపార అది ఇస్పేట్ అయినది. సాధారణముగా స్పేడ్ అను (ఏస్) పెద్దదిగానుండుటచే కాన దానిచేకే ఈఆటకుపేరు వచ్చినది. ఈపేకలతో ౧౫౫ ఆటలు ఆడవచ్చును. గారడీవారు ౫౦ విధాల గారడీని ఈపేకలతో చేయుచున్నారు. అన్నిటికంటే గొంపలుతీసేఆట మనాఫ్ ఆట. మనీఆఫ్ (moneyoff) ద్రవ్యంస్వాహా అని దీనియర్థం. దానినే పరేల్ అంటారు. మూడాకులాట అంటారు. చదువురాని చంద్రమ్మ ఓనమాలురాని యెంకియ్యకూడా ఈఆట ఆడుతారు. అతి ప్రాచీనములో హిందువులు చతురంగం అను ఉత్తమోత్తమగు ఖేలనచక్రవర్తిని ప్రపంచానికి ప్రసాదించిరి. పాశ్చాత్యులు నీచాతినీచమగు ఈమనాఫ్ ను ప్రపంచానికర్పించిరి. ఈపేకాట మొదట ఫ్రాన్సుదేశములో జన్మమెత్తినది. ఫ్రాన్సులోని నాలుగు ముఖ్యవర్గాలను తెలుపుటకై నాలుగురంగులేర్పాటుచేసిరి. గడ్డపార కృషీవలులను తెలుపును. డైమండువర్తకులకాదు, అది యిటుక, కట్టడము కట్టుకార్మికవర్గమును సూచించును. క్లబ్ గదకాదు. అదొక ఆకు (Clover leaf-trefoil) అది వ్యవసాయకులకుచెందుతుంది. హార్టుఅనేది సర్కారుగుమాస్తాలు ధరించే టోపివంటిది. అందుచేత అది అధికారవర్గాన్ని సూచించును. మొదట పేకాటలను ఆటబొమ్మలకు కోట్లున్నందున కోట్ కార్డులనిరి. ఈఆట ౧౩౦౦ క్రీస్తుశకములో సృష్టియయ్యెను. ఆతర్వాత ఇంగ్లాండులోనికి వ్యాపించి ముఖ్యముగా స్త్రీలలో ప్రచారమాయెను. ఈఆటను పోప్ అను ఆంగ్లకవి Rape of the lock అను కథలో వర్ణించినాడు. అయితే అప్పటిఆటలోనేటి మనాఫ్, బ్రిడ్జి, రంజ, ఖుల్లాట, రమ్మీ, రుదకుగాడిదాట, అప్పుడులేకుండెను. గాడిదాటఅంటే ఇంగ్లీషులో giving the Card అని అంటారు. దానికి మనవారిచ్చిన తెనుగుముద్దుపేరు. మనదేశములోని పల్లెపల్లెలో ఈరాక్షసిఆట వ్యాపించిపోయినది. మనదేశములోనికి ఈఆట దిగుమతియై ౩౦ ఏండ్లు అయినట్లు కానవచ్చుచున్నది.

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవసంఘ ద్వితీయ వార్షికోత్సవము

౨౫వ తారీఖు సాయంత్రం ౫ గంటలకు వార్షికోత్సవకార్యక్రమము సికింద్రాబాదు కింగ్స్ వే టౌనుహాలులో ప్రారంభింపబడెను. శ్రీమాన్ విద్వాన్ కాండూరు సీతారామాచార్యులు గారు రామానుజ విజయ్యజాగోహణ మొనరించి, ధ్వజముయొక్క ముఖ్యత్వము నుపదేశించిరి. సి. రంగాచార్యులు, యమ్.ఏ. ఎల్.ఎల్.బి. గారు అధ్యక్షతవహించిరి. సభలో దివాన్ బహద్దర్ అర్. శ్రీరామస్వామిగారు రావుబహద్దర్ బూర్గుల మహాదేవ్ గారు మొదలగు పెద్దమనుష్యులందరు పాల్గొనిరి. కరీంనగర్, నల్గొండ, వరంగల్, ఆత్రాఫ్ బల్దా మొదలగు జిల్లాలలోనుండి రెండువందల మంది ప్రతినిధులు పాల్గొనిరి. పరకాల, అహోబిల, వానమామలై మొదలగు మఠాధిపతులయొక్క ఆశీర్వాదములను కార్యదర్శిగారు వినిపించిరి. ఆహ్వాన సంఘాధ్యక్షులగు కైలాసపు రంగయ్యగారు వైష్ణవసంఘ కార్యక్రమముల నుగ్గడించుచు జిల్లాలలోనుండి వచ్చిన ప్రతినిధులకు స్వాగత మొసగిరి.

అధ్యక్షులవారు తమ అధ్యక్షోపన్యాసమున అనేకములైన విషయములను బోధించిరి. అందు రెండుమూడు విషయములను చూపుచున్నాను. మహాసభలు జనక మహారాజు కాలమునుండి జరుగుచున్నట్లు ఉపనిషత్తులు ఘోషించుచున్నవి. ఋగ్వేద కాలమును పాశ్చాత్యపద్ధతిని నిరూపించుచు ఆనాటి సంఘపరిస్థితులను చూపించిరి. మతవైష్ణవమత ప్రాముఖ్యత ఆళ్వారాచార్యులు ప్రపంచమునకు చేసిన మేలు, ప్రపంచమున ప్రతివారు రామానుజసిద్ధాంతమునందుగల ప్రపత్తి మార్గమునవలంభించి తరింపవచ్చును. అట్టివారికి జాతివర్ణభేదములు పాటింపబడక వైష్ణవశిరోరత్నములుగా భావింపబడుచుందురు. ఇట్టిస్థానము వైదికమతములో ఎచ్చటనూ నపనిదానిని రామానుజులవారొసగిరి. వైష్ణవులలో ఆంధ్రద్రావిడాది వడగలై తెంగలై మొదలగు భేదములను ఎంతవరకు వదలగలమో అంతవరకు మనము వృద్ధికిరాగలమని ఉపన్యసించిరి.

ఉపన్యాసకేసరి, కాండూరు రామానుజాచార్యులగారు రామానుజాదర్శములను చూపించుచు ఉపన్యసించిరి.

౨౬వ తారీఖున ఉదయం ఆరాధన సభజరిగి పెక్కుతీర్మానములు గావింపబడినవి.

శ్రీ ఆళ్వారుగారు నాలాయిరప్రబంధ గానముతో ప్రార్థనగావించి శ్రీమాన్ శతావధాని కృష్ణమాచార్యులుగారు శతావధాని శ్రీనివాసవెంకటాచార్యులుగారు చలమచర్ల రంగాచార్యులు గారు బిలుకమత్రిరామచార్యులు గారు ప్రశంసాపద్యములు చదివిరి. శ్రీమాన్ ఉపన్యాసకేసరి కోవెల్ కందాళై రంగాచార్యులు గారు ఆచార్య ప్రభావము నుపన్యసించిరి. శ్రీమాన్ ఉపన్యాసరత్న దాశరథి వెంకటాచార్యులు గారు ఆళ్వారుల వైభవమును ఉపన్యసించిరి.

శ్రీమాన్ ఉపన్యాసభూషణ కాంటూరు రామానుజాచార్యులు గారు రామాయణ విషయము నుపన్యసించిరి.

శ్రీమతి జయలక్ష్మీదేవిగారు ప్రశంసా పద్యములు వినిపించుచు వైష్ణవ స్త్రీప్రచారమునురామానుజాచార్యకాలములో అభివృద్ధి వచ్చినాదని సుడిరి. దివాన్ బహద్దర్ శ్రీరామస్వామిగారు వైష్ణవ స్త్రీరత్నములు, సభలలో పాల్గొని తమ అమూల్యమైనశక్తిని జూపించి ప్రచారమును సాగించవలయును. వైష్ణవస్త్రీలు చాలా వెనకబడియున్నారు. రాబోవువార్షికోత్సవమువరకు పదిమంది స్త్రీలైన ఉపన్యాసములలో పాల్గొనవలయునని బోధించిరి.

ఆహ్వానసంఘమువారు చేసినకృషి అమూల్యమైనది. ఈసభయొక్క సర్వవ్యవహారములను కైలాసపు రంగయ్యగారు నేలకుంటు నారాయణగారు నేలకుంట కాశయ్యగారు ఈముగ్గురు నిర్వహించి తమకు వైష్ణవమతమునందుగల అభిమానమును చూపించినందుకు ఈసు ఘనతమైన ధన్యవాదాల నర్పించుచున్నారము పెక్కుసారులు మాతో శ్రమపడి పద్మాకుంట రంగయ్యగారికి కూడా సభ హృదయపూర్వక ధన్యవాదాల నర్పించుచున్నారము. ఈ తృతీయ సంవత్సరమునకు దివాన్ బహాదర్ అరావముదయ్యంగారు గౌరవాధ్యక్షులుగను దాశరథి వెంకటాచార్యులు గారు అధ్యక్షులుగను డాక్టరు రంగాచార్యులు గారు ఉపాధ్యక్షులుగను సి.రంగాచార్యులు గారు గౌరవ సభ్యులుగను శ్రీవారు శ్రీ రామాచార్యులు కార్యదర్శిగ నెన్నుకొనబడిరి. ధన్యవాదాలతోను సభ ముగింపబడెను.

రాజకీయ ఖైదీలను సాధారణ ఖైదీలనుండి వేరుగనుంచుట

బెంగాలు ప్రభుత్వమువారి విధానము

బెంగాలు ప్రభుత్వమువారు వారిరాష్ట్రములో రాజకీయఖైదీలను సాధారణఖైదీ శ్రేణి కేరే జెయిళ్లలోనుంచుటకు ఒకప్రణాళికను తయారుచేయుచున్నారనియు అది ఈ సంవత్సరాంతములోగా పూర్తికాగలదనియు కలకత్తాపత్రికయొకటి స్టేట్స్ మన్ అను దానియొక్క అగస్టు ౫తేదీనాటి సంచికలో వ్రాయబడినది.

అజీరుపేట్లు వలకు ౫ వేల మంది ఆహుతి

అజ్మీరు మార్వాడాజిల్లాలోపడిన వెల్లువలలో ౫వేలమందికంటె ఎక్కువగా చనిపోయినట్లు తెలియుచున్నది. ఈవెల్లువ ౨౦౦ సంవత్సరముల వెల్లువలో పడ్డది. రోగ్లు మున్నగునవిపరిగాశేల్లు. ఆశాఖారులు అధికారి గాన్టంత మంది మరణించిరో తెలుపజాలకున్నారు. ఒక పిన్ను గ్రామములోనే రెండువేలమంది మరణించినారు.

ఢిల్లీలో అమెరికా సంయుక్త రాజ్యాల సైనికాధికారి

పూర్వము అమెరికా సంయుక్త రాజ్యాల సైనికశాఖయందు విమానదళములో గొప్పఅధికారిగనుండిన జనరల్ జార్జిబ్రెట్ మే జర్ నారు ఏదో ఒక ముఖ్యమైనపనిపై అగస్టు ౫తేదిన ఢిల్లీకి చేరినారు. వారు ఇండియాలోనుండే అమెరికను సేనల ప్రధాన నాయకుడగు జనరల్ స్టిల్వెల్ గారిని దర్శించి మాట్లాడిన తర్వాత చైనాయుద్ధానికి సంబంధించిన ప్రదేశములో స్టాలిన్ మేజర్ గారు దేనికొరకని ప్రకటింపబడలేదు.

జిల్లాలు

రామనాథం బి.ఏ. గారి చిన్న మనవికి జవాబు

౧౧-౧౦-౫౨వ ఫ. శ్రీయుత రామనాథంగారు ఆంధ్రమహాసభ ఓరుగల్లు జిల్లాసంఘమునకు యొక వినతి చేసియున్నారు. ప్రజలలో అపోహలు తొలగించుటకై ప్రకటన చేయవలసివచ్చినది. వారు జిల్లాసంఘముపై ప్రతిబింబింపజేసిన ప్రశ్నలవిషయమున రానీలదౌర్జన్యము ౧౬-౯-౫౨నాడు శ్రీ రావులక్ష్మీనరస్సయ్యగారు చేసిన ప్రకటనను ఉదహరించుకొని ౯-౯-౫౨నాడు స్థాయిసంఘము ఏదికూడ చేయవలసిన కార్యక్రమమును తెలుపుమని ౭౧౭ క్రమసంఖ్యగల లేఖ వ్రాసియుంటిని. వీరు స్థాయి సంఘమునకు తగుచర్యగైకొన్నందువల్లను ఆ రానీ అదౌర్జన్య కర్తలతిరిగి ఏమియు జిల్లాసంఘమునకు రానందునను ప్రత్యేకముగా జిల్లాకమిటీ చర్యకును గడంగలేదు.

ఇక రెండవవిషయమైన ఆహారవస్త్రసమస్య పరిష్కారసందర్భమున జిల్లాకార్యకర్తలు సహేతుకమైననిర్ణయమునకు వచ్చుటకై జిల్లాకమిటీకృషి విపులముగ వివరించెదను.

౨౫-౬-౫౨వ తేదిన జిల్లాకమిటీ ఎన్నికలు జరిగిన పిదప ౮-౭-౫౨ నాడు నూతనజిల్లాసంఘమువారి సమావేశము ఖమ్మంలో జరిగినది. జిల్లా ఆహారసమస్యనుగురించి వివరముగ శోధన జరుపుటకై జమలాపురం కేశవరావుప్రభృతులతో ఒక ఉపసంఘము ఏర్పరచబడి ౧౫-౭-౫౨వ ఫ. నాటికి వారిని నివేదిక జిల్లాకమిటీ ఆఫీసుకు పంపప్రార్థించుచు ఒక తీర్మానము చేయబడెను. ఆ ఉపసంఘమునకు కార్యదర్శి గానున్న నేను జిల్లాకమిటీసభ్యుల అభిప్రాయమునకుతోడు ఇతరులకును వ్రాసియుంచినపదప ౨౫-౭-౫౨నాడు ఓరుగల్లునసమావేశమైన జిల్లా సంఘమువారు పమిడిపల్లిహనుమయ్యగారు తప్ప మిగిలినవారు తమఅభిప్రాయమును పంపనందునను ఉప సంఘసమావేశము జరుపుట కవకాశము చిక్కనందునను రాబోవుసమావేశమువరకు ముఖ్యుల అభిప్రాయమును సేకరించుటకును ఉపసంఘనివేదిక సిద్ధపరచుటకును" తీర్మానరూపముగ నన్ను కోరియుండిరి. ఆ సంఘసమావేశమునకు ౨౫-౭-౫౨నాడు జరిగిన అధ్యక్ష స్థాయీసంఘసభ్యుల ఎన్నికను భోజనాదిసౌకర్యములకై తగుబర్తీకవ్యవస్థ చేకూర్చుటయందును ఎన్నికలకై సరిసన్నాహము చేయుటయందును కాలముగడుపవలసి వచ్చినందున ఉపసంఘసమావేశము జరుపుటలేకపోయినది. ఐనను తిరిగి కలిసికొని ౯-౮-౫౨నాడు ఉపసంఘమువారిసమావేశము ఖమ్మంలో శ్రీలక్ష్మీనరసయ్యగారిఇంటియందు జరుపబడెను. ఈసమావేశమునకు సభ్యులగు రామనాథం బి.ఏ. గారుకూడా విచ్చేసి తమసూచనలనిచ్చిరి. ఇంతలో ౧౩,౧౪,౧౫ తేదీలలో మహాసభజరుప నిశ్చయమైనందున దానికై ప్రతినిధులగాంపోవుటకై తగుకృషి చేయవలసివచ్చెను. ఆకృషిఫలితముగా ఎన్నికోబడిన ౨౫౭ ప్రతినిధులకుగాను ౧౫౦మంది విచ్చేసిరి. మహాసభవిజయవంతమగుటకు ఓరుగల్లుజిల్లా అధికభారమువహించినదని వేరుగా చెప్పనక్కరలేదు. ఈవిధమున మహాసభ ఎన్నోపను ... ఇంతలో స్థానికకమిటీలఎన్నికలు జరుపుటకును గతసంవత్సరము ఆదాయవ్యయములు కలిగి పరిశీలనకై తగుఏర్పాటులజేయుమని స్థాయిసంఘమువారు ౨౯-౯-౫౨నాటిలేఖద్వారా కోరియుండిరి. అందులకై తగుఏర్పాటులు ప్రారంభింపగనే ౫-౯-౫౨నాడు స్థాయిసంఘమువారు "మహాసభతీర్మానము సంపూర్ణమన్నామనియు ఆతీర్మాన ములఆచరణలోనికి తెచ్చుట కావలసిన ౧౨-౯-౫౨ నాటిసమావేశములో నిర్ణయింపబడినపిదప ఆవిధానముయొక్కవివరములు తెలుపబడును. అప్రకారమే అన్నికమిటీలు అనులబడవలసి యుండును" అని వారిచే పిదప ౧౨-౯-౫౨నాడుజిల్లాకమిటీవారు తమలో సమావేశమై ఆహారసమస్యపై చేసినతీర్మానము గమనింపనగును.

స్థాయిసంఘమువారి ఆజ్ఞ ననుసరించి మా కార్యాలయమునకు ౨౧-౯-౫౨నాడు అచ్చువేయబడినకొన్ని కాపీలు పంపబడెను ... ... అన్ని తాలూకాలకు తద్వారా పట్టిగ సమకమిటీలకు ... ఆదరించువ... మరి త్వరితముగా స్థాయిసంఘము ... కార్యక్రమమును ... లోనికి పెట్టుటకై తగుఆజ్ఞ ... జిల్లాసంఘమునకు చేకూర్చుటకై యత్నములు జరుగుచున్నవి.

ఇక మూడవవిషయమైన, ... జమాబందీ విషయములో తాలూకాసంఘమునకుగాని స్థానికసంఘమునకుగాని నివ్యక్తిగతముగా నీజిల్లాసంఘమునకు ... తమకష్టములను తెలిపికొనియుండలేదు. ఇనుస్థాయిసంఘమువారు ఈరానీలదౌర్జన్యము తీర్మానముతోపాటు ౧౯-౯-౫౨నాటి గోల్కొండపత్రికలోనే జమాబందీ ము రాఘవలగురించి ఉచితన్యాయ సహాయము ఇవ్వదలచుకున్నవడలిపై యు ఆదుకొనదలచుకున్నారు ... చివరికైతీర్మానము ననుసరించియే మాచాలపగారావుగారును శ్రీ కవుటూరి సత్యనారాయణరావుగారును ఉచితన్యాయ సహాయము చేసినట్లుగా

రాయలసీమ కరువునిధి

(ఓ-వి)

ఆ కాలకి ని. ఆం. మ. సభ, ఖమ్మంతాలూకా కమిటీవారు మున్నగువారు రాయలసీమకరువునిధికి కొంత ధనము సేకరించు ఉద్దేశముతో పని మొదలుపెట్టిరి. పురప్రముఖులలో ముఖ్యముగా బీ. ఆర్. శాస్త్రిగారు మరియు అద్దంకి త్యాగరాజు గారు మహోత్సాహముగా తోడుపడిరి. ముస్లిమువరాలక్షున కు కొంతధనము సేకరించగలిగిరి. గాంధీమహోత్సవమునాడు ... ... రామయ్య సీమవిపాదగాథ తెల్పు ... పాడుచు వీధులయందుసంచారముచేయుచు ధనము సేకరించిరి. వర్తకసంఘ స్త్రీలు ... గుమాస్తాలనుంచే వసూలుచేసియిచ్చిరి. గుమాస్తాలలో ముఖ్యముగా పాల్గొన్నవారు వెంకటావధాని శేషాద్రి, కోడిపాక లక్ష్మీనారాయణగారు.

సాయంతము ౫గంటలకు ఆర్యపల్లివారి పత్రములో అనంతపూర్ణానందముగారి అధ్యక్షతక్రింద సమావేశము జరిగెను. సమావేశములో బీ-ఆర్. శాస్త్రిగారు మరియు పూర్ణానందంగారు వసూలైన రక్కము ... సర్ విజయాగారికి పంపుటకు నియమింపబడిరి.

రాయన్నపేట పట్టికమిటీవైపునుంచి రాయల సీమ క్షామనివారణార్థం సేకరించిన ధనము రాయన్నపేటవాస్తవ్యులైన ఎ. గోపాలకృష్ణయ్యగారి ద్వారా బెజవాడఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఆఫీసులో ఒప్పగించబడినది. సేకరించినధనము ౭౫ రూ. ఈధనము సేకరించుటలో పైడిపల్లి హనుమయ్య చౌదరిగారు చాలా ప్రశంసనీయముగా తోడుపడ్డారు.

టపాపర్పాటుకై మొఱ

మా "రంగాపురము" కల్యాణర్తి తాలూకాలో చేరినది. గృహసంఖ్య (౫౩౦) జనసంఖ్య (౨౦౭౮) కలదు. తపాలుఅవసరము తెన్నిరోజులకు ఇచ్చట ప్రాథమికపాఠశాలఉన్నది కాని టపాఏర్పాటు కాలేదు. కల్యాణర్తినుండి వారకొకసారి మాత్రము ఉత్తరములుపంపబడును. చుట్టుపట్లప్రక్క చూచినను ౭, ౯ మైళ్ళలోకూడ టపాలేదు. చాలఇబ్బందికలదు. ధరావత్తుకట్ట శక్తిలేనిపల్లెఇచ్చట ఇదివరకుటపాఏర్పాటుజరుగలేదు. ఇప్పుడు సర్కారు వారు అచటచటధరావత్తు లేనిచో టపాఏర్పాటు చేయుచున్నారు. గాన మేము దరఖాస్తుపెట్టగా "అచటఖర్చులు హెచ్చు గాన ధరావత్తులేనిదే టపాఏర్పాటుచేయజాలము"ని జవాబు వచ్చినది. ఇచ్చటటపా ఏర్పాటు చేయగలరు. అందుచే తిరిగి మనవిచేయుచున్నాము.

౧౦. ౧౦. ౫౨ రేపల్లిలో జరిగినజిల్లాకమిటీసమావేశములో పాకాలమధిరతాలూకాల ప్రతినిధులు తెలిపియుండిరి అంతియేగాక పాలేరుపై రాష్ట్రాలపై మాఒంటిమురాఘాపెద్దయుములో రంగారావుగారి నుండి శ్రీయుత పేర్యాల సత్యనారాయణశర్మ రామనాథం బి.ఏ. గారలు తెలిసినయువారిది ... కనుగొనగా తెలిసినది.

రాజలింగం.

కరువుకాలంలో సహాయం

భోనగిరి.

కూలీకిక రువు, గుడ్డకరువు, కష్టపడిజీవించే ప్రజాతికి కరువు ... ఈ రోజుల్లో గోర్ని వరకు లు ౭౫ వేలమంది ... వ్యాధిపరని ప్రపంచశాంతికిగాను లోకక్ష్యామాత్రముగు విష్ణుయజ్ఞం జరిపారు. ... ప్రపంచమునకు శాంతియేమికలిగించినదోమో ఈదేశములో ఏదేశీయ పరిశ్రమలైనా ఏర్పాటుచేస్తే ఎల్లప్పటికి ... ప్రాంతీయ కూలి వాండ్లకు మేలు చేసినవారవుదురే, పీదపిల్లలకు పాఠశాలలేర్పరచిన విద్యార్థులకు ... సంపాదించినవారవుదురే, ఇంతను ... పర్తకమహాశయులు చేసినదేమంటే పండితులను, ... శాస్త్రజ్ఞులను ... ... మాత్రం ... ... అయుర్వేద వైద్యులను వైద్యులతోకలసి ... సముచితమైన ... ... పించవలసినదని సహాలు పేసెరి

పెద్ది అంజయ్యగుప్త

పటేలు పట్వారీల దురవస్థ

తాలూకాలలో ప్రతిగ్రామానికి మున్గురువతన్దారులుగలరు. మంచిఖుగలగ్రామమున ౪౦౦ రూ॥ వసూలైనయెడల ఒక్కొక్కపటేలుకు (౩౦) పట్వారికి (౧౮౦) స్కేలుఇస్తారు. ఈదినములలో పెన్షనుకుకూడా అంచముఅంటు ఎంతో గొప్ప ఆపేక. ఇప్పుడుమాప్రాంతములో ప్రతివతన్దారుకు నాల్గు సంఖుఅని ప్రతిమాసమునకు రెండు రూపాయిలువిధించినారు. ఇట్లుండగా మాకేగొప్పలేయినిం జీతవెళ్ళి ప్రేసింగుచేసుకుంటకు నె మాసములుండవలెనట. అనగా కనీసంగుండురూపాయిలుపట్టును. పతన్దారులకురాబడి ౭౦ రూపాయిలు ... ... ఎవరు చూచుకోవలెను యిట్లగాక ప్రేసింగుచేసి తునకు సనదుకోరితే దానికింతవరకు ఖర్చు అవుతున్నవి.

(ఒక ఎల్లారెడ్డి తాలూకా పటేలు)

అవిరామనాదబ్రహ్మ మహారుద్రాభిషేక యాగము

(స్వ-వి) మంథెన ౨౮-౧౦-౫౨

ఈగ్రామములోని పురాతన సిద్ధేశ్వర, కీలేశ్వరాలయములు శిథిలమై, చాళుక్యశిల్పావశేషములుగ నుండ బ్ర. శ్రీ లోకేగారి పెద్దరామన్న మంత్రిగారు సుమారు పదివేలరూప్యములతో జీర్ణోద్ధారము చేసి వానినిత్యకర్మలపండువుగానిర్మించియున్నారు.

ఒకప్పుడు గబ్బిలము లకాలవాలముగానుండిన యీజీర్ణదేవాలయములు, తిరిగి నూతనశిల్పసౌధమైనందుకు ప్రకాశించుటయేగాక వైదిక ధర్మగ్రంథముల పారాయణవిధిత్తము ప్రోగైనవిఖ్యాత పండితవర్యులచేతను, శాస్త్రుల చేతను, సిద్ధాంతులచేతను అలరారుట, మరియు నిచ్చటియువకులంగతి సహాకారము ... ... యత్యంత ప్రశంసనీయమును, భావిభాగ్యోదయమునకు మార్గదర్శకము నగుచున్నది.

వేదపాఠశాలకై యీక్రిందివిధముగా విరాళములవాగ్దానము లభించియున్నది.

శ్రీలోకేగారి పెద్దరామన్నగారు	౧౦౦౦
శ్రీఅవధాను శ్రీరాములుగారు	౪౦౦

(ఒకయొకరముపోలముపై విలువగలది) ఇతరులున్ను యథాశక్తియిచ్చిరి.

జోగిపేట గ్రామ సమ్మితి

(ఓ-వి)

స్థానిక జోగినాథాంధ్ర గ్రంథాలయమున కార్యకర్తలు ఎన్నుకోబడిరి. టి. రుద్రప్ప వకీలుగారు అధ్యక్షులు, ముకల్ కర్ గోవింద్రావుగారు కార్యదర్శి, సభ్యులు ముగ్గురు.

సేనలకొరకు భారతదేశపశువుల మాంసము

భారతశాసనసభలో చర్చ

క్రొత్తఢిల్లీలో స్టేట్ కౌన్సిలుయొక్క ఆగస్టు ౬ తేది సమావేశమందు సర్ హుసేన్ ఇమాంగారు భారతదేశంలోని సేనలకై అమెరికా, ఆస్ట్రేలియానుండీ మాంసమును తెప్పించవలెననియు, భారతదేశ వ్యవసాయకులు పంటలను ఎక్కువగా పండించునట్లు చేయుటకై సమీపదేశములనుండి పశువులను తెప్పించి చౌకధరలకు యివ్వవలసినదనియు ఒకతీర్మానమును ప్రతిపాదించిరి.

దానిపై ఉపన్యసించుచు హుసేన్ ఇమాంగారు భారతదేశంలోఉండే విదేశీయసేనలును, యుద్ధపు ఖైదీలును ఎక్కువగా మాంసాహారులై యుండుటవల్ల తనతీర్మానము అవసరమైనదనిరి. ఇపుడు యుద్ధానికిముందుకంటె అయిదంతలపశువులు ఇందుకై చంపబడుచున్నవి. యుద్ధమునకుపూర్వముఇండియాయొక్క అవసరములకు కావలసినవి పోగామిగిలిన పశువులుమాత్రమే చంపబడుచుండినవి. కాని యిపుడు ధర తెక్కువగాపెట్టి మంచిపశువులను మాంసముకొరకై తీసికొనిపోవుచున్నారు. దీనివల్ల వ్యవసాయకులకు నష్టమేగాక భారతదేశమంతటకు పాలు నెయ్యికూడ సరిగా దొరకకుండపోయినవి. పోయిన సంవత్సరము ౨౭౬౦౦౦ పశువులు ఈదేశములో చంపబడినవి. ఇండియాదేశములో అనేకులు పశువులను చంపుట మంచిదికాదను అభిప్రాయముగలవారైనను, పశువులరక్షణనుగురించ కేంద్రప్రభుత్వమువారును చేసియున్న ఆజ్ఞలు పాటించబడుచుండుటలేదు.

బీహారులో ఒకజతఎద్దులధర యుద్ధానికి పూర్వంలోకంటె అయిదింతలైనదని ఆర్. బి. మెహతాగారు ఉపన్యసించుచుచెప్పిరి.

లాలా రాంశరణ్ దాస్ గారు ఈపశువుల హత్యలు ఎక్కువగుటచే నెయ్యిమరి కార్యాలకుకూడ లభించుటలేదని మొరపెట్టిరి.

ఇపుడుఇండియాలో ఒక్కొక్కనికి రోజుకు ౭ఔన్సులలెక్కన పాలుదొరకుచున్నవనియు, అందులోఒక్కొక్కరు ఏడుఔన్సులపాలు మాత్రము త్రాగుచున్నారనియు, న్యూజీలాండు మున్నగునటువంటిదేశాలలో రోజుకు ఒక్కొక్కనికి ౫౬ఔన్సులపాలు దొరుకుచున్నవనియు, వారలు రోజుకు ఒక్కొక్కరు ౩౭ ఔన్సులపాలు త్రాగెదరనియు సర్ జోగేంద్రసింగుగారు ప్రభుత్వపక్షమున చర్చలకు సమాధానమిచ్చుచు చెప్పిరి.

సమాధానమైనతర్వాత హుసేన్ ఇమాంగారు తనతీర్మానమును ఉపసంహరించుకొనిరి.

బట్టలన్నిటిని అక్టోబరు ౧౧లోగా అమ్మివేయవలెను

ఇండియాప్రభుత్వము ౭ రు ఆగస్టు ౭తేది నాడు గావించిన ఒకప్రకటనలో ౧౯౪౩ ఆగస్టు ౧తేదీకి ముందు తయారుచేసినబట్టనుగాని నూలునుగాని ౧౯౪౩ ఆగస్టు ౩౧తేదిలోగా అమ్మవలెననియు, ఆబట్టలనువిల్లర వర్తకులు అక్టోబరు ఆఖరులోగా పూర్తిగాఅమ్మివేయవలెననియు,ఇదిగాక౧౯౪౩ నవంబరు బట్టలకంట్రోలుఆజ్ఞలోని నిబంధనయని యు తెలిపినారు.

ఇండియాలో కాంగ్రెసు ఖైదీలు

ఆగస్టు ౫తేదిన బ్రిటీషుపార్లమెంటు కామనుసభలో ఇండియామంత్రి అమెరీగారు ఒకప్రశ్నకు సమాధానమిచ్చుచు పోయిన మేనెల ౧౫తేదిన ఇండియాలో కాంగ్రెసుఉద్యమమునకై ఖైదు చేయబడియున్నవారలసంఖ్య ... అని చెప్పిరి. న్యాయస్థానములలో నివారణలేకుండ కొద్దికాలమువరకుగాని లేకదీర్ఘకాలమువరకుగాని బంధీకృతులైనవారిసంఖ్య ౧౨౦౦౮అనిచెప్పిరి ఈలెక్కలలో ... యవ్య సరిహద్దురాష్ట్రపు లెక్కలు చేరి యుండలేదు.

కాంగ్రెసుపతాక నిషేధము

పాట్నా, ఆగస్టు ౫

ఇకపైను కాంగ్రెసుపతాకమును ప్రదర్శించిన చో ప్రజాశాంతికి చిక్కులుగలుగవచ్చును- అనుకారణము తెలుపుచు బీహారుగవర్నరుగారు అసాధారణ జీదాలో నొకప్రకటనచే కాంగ్రెసు పతాకమును ప్రదర్శించరాదని నిషేధాజ్ఞనుచేసినారు.

(అ-ప్రె)

అహమ్మదాబాదు, ఆగస్టు ౩

పూర్వముబొంబాయి మంత్రివర్గములో నొకమంత్రిగనుండినట్టి సర్ రుస్తుంవకీలు గారి కుమారుడగు పెర్సివకీలు గారి నిజిల్లామేజిస్ట్రేటుయొక్క నిషేధాజ్ఞను అతిక్రమించి ఊరేగింపు నడిపించినందుకై విధించబడిన శిక్షను అనుభవించవలసినకాలము పూర్తికాగానే ఇటీవల సెంట్రలుజైలునుండి వదలిపెట్టియుండిరి. ఆ రినిమళ్లీ భారతదేశరక్షణ నియమాలలో ౧౨౯నియమము ననుసరించి నేడు అరెస్టుచేసిరి.

తిండిపదార్థములకే రేషను పద్ధతి

ఆగస్టు౬తేదిన బ్రిటీషుపార్లమెంటు కామనుసభలో అమెరీగారు ఇండియాలోని రేషనుపద్ధతి నిగురించిచెప్పిరి.

బొంబాయిలో ఆహారపదార్థముల రేషనింగుపద్ధతి అమలులోనున్నదనియు, ఇతరపట్టణములలోకూడ ఆదిఏర్పాటు చేయబడనున్నదనియు వారుచెప్పిరి. ఆహారపదార్థములతప్ప వేరేవాటిని రేషనుచేయుటలేదనిరి. బెంగాలురాష్ట్రములో గ్రామాలనుండిజనులు కలకత్తానగరములోనికవచ్చి చెత్తకుప్పలు ఏరుకొనితిని జీవించుచున్న సంగతిని ఆ మెరీగారెరుగుదురాయని ఒకసభ్యుడు ప్రశ్నించగా ఆమెరీగారు తనకుభయ్యమైనసమాచారమునంతయు సభవారికితెలిపెదననుచు ఆవిషయమంతయు ప్రధానముగ స్వపరిపాలనముగల బెంగాలురాష్ట్రమువారిబాధ్యతకు సంబంధించినదనిరి. భారతదేశములోకొందరు పోరన్నక్ గారుచెప్పినట్లుగా క్రొత్తగ ఇట్టిస్థితికివచ్చినట్లు తనకుతెలియదని ఆమెరీగారనిరి.

౧౫ఏండ్ల వరుడు ౧౩ ఏండ్ల వధువు

యువకుల సత్యాగ్రహము

తాంమాబర్లాస్వ్యర్ అను ఒక జమీందారుడు ౧౫ఏండ్లవాడు అతడు ౧౩ఏండ్లకన్యను వివాహమాడుటకై కొరకొని ... అక్క ... వకన్యకంటెకిరిదగా, కొందరుయువకులు అతనిని ఆవివాహ ప్రయత్నము మానుకొనవలసినదనిరి. ఆవృద్ధవరుడు తాను ఆ కన్యకు ... సూరలేలు యిచ్చియుంటిననియు, అయినవానిని తనకుతిరిగియిచ్చివేయుట కిష్టపడుటలేదనియు అదియంతయు తెలిపెను. అందుపైయువకులు సత్యాగ్రహముచేసి ఆవృద్ధవరుని వివాహము లేకుండానె స్వగ్రామమునకు వెళ్ళిపోవునట్లుచేసిరి.

ఈజిప్టులో అల్ప సంఖ్యాకుల సమస్య పరిష్కార పద్ధతి

హైదరాబాదు నగరంలో ఈజిప్టు ప్రొఫెసరు వివరణ

ఈజిప్టులో కెయిరోనగరమందు అల్ హజర్ విద్యాపీఠమందు ప్రొఫెసర్ ఆగు ఎల్ అజిమిగారు హైదరాబాదు (దక్కన్) నగరమందు ఆగస్టు ౫తేదినయందుపెట్టి ప్రెస్ ప్రతినిధి అడిగినప్రశ్నలకు సమాధానములిచ్చుచు ఈజిప్టుఇపుడు అనుభవించుచున్న స్వాతంత్ర్యము శ్రీ॥ శ్రీ॥ సాదుజగ్లుల్ పాషా శ్రీ॥ శ్రీ॥ మహమ్మదు అబ్దాహు, శ్రీ॥ శ్రీ॥ ముస్తాఫా కమాల్ పాషా, క్రైస్తవులనాయకుడగు మక్రాంబీదుపాషాగారలు చేసినపనియొక్క ఫలితము అనిరి.

ఈజిప్టులో అల్ప సంఖ్యాకుల సమస్యను పరిష్కరించిన విధమును దెల్పుచు ప్రొఫెసర్ ఎల్ అజిమిగారు ఇట్లుతెలిపిరి. వాస్తుపార్టీయొక్కయు సాదుజగ్లుల్ పాషాగారియొక్కయు ప్రతిష్టయెక్కువగానున్నప్పుడు ఈజిప్టుజనసంఖ్యలో ౧౬పాళ్ళలోనొకపాలు లెక్కన ఉన్నక్రైస్తవులు ఈజిప్టు స్వతంత్రమైనపుడు తమకెట్టిహక్కులుండునో తెలుపవలసినదనిరి. సాదుజగ్లుల్ పాషాగారువారలకోరిక లనుభిన్నాభిప్రాయములు లేకుండ ఒకవిధముగ తెలుపవలసినదనిరి. క్రైస్తవులుతమకు మంత్రివర్గములో ఒకమంత్రిపదవిని, ప్రభుత్వోద్యోగాలలో ౧౬పాళ్ళలో నొకపాలును, శాసనసభలో ౧౬పాళ్ళలో నొకపాలలెక్కన ప్రతినిధులను కావలెననికోరిరి. ఈకోరికలు వారలజనసంఖ్య లెక్కకు అనుగుణముగానుండెను. ఇవిముఖ్యములైనకోరికలు ఇంతే,కాక వేరేచిన్నకోరికలుకూడ ఉండెను. జగ్లుల్ పాషాగారు అల్పసంఖ్యాకుల యెడచాలఔదార్యముతో వారలుకోరినంత కెక్కువ రెండింతలిచ్చి మంత్రివర్గములో ఉండగల క్రైస్తవమంత్రికి చాలముఖ్యమైన పరిపాలనశాఖలలో నొకదానినిచ్చుటకు అంగీకరించిరి. మంచిరోజులువచ్చినపుడు జగ్లుల్ పాషాగారు ఈప్రకటనప్రకారము అమలుచేసిరి. ఈజిప్టులో ముసల్మానులును క్రైస్తవులును ఐకమత్యము గలిగియున్నారు. వారలలో పరస్పరభేదభావములు లేవు ఇప్పటిఈజిప్టుప్రధానియగు నహాస్ పాషాగారిని క్రైస్తవులు చాలాగౌరవింతురు అందువల్ల నహాస్ పాషాగారు క్రైస్తవులయెడచాలాపక్షపాతముతోనున్నారనువిమర్శలుకూడ చేయబడుచున్నవి.

వెర్రి వేంగళప్ప కవిత

పూర్వకాలములో పాకయజ్ఞం అనేది చేస్తూ ఉండిరట. మన పెద్దలు పూర్వం మాంసం తింటే యజ్ఞాలు చేసి తింటూ ఉండిరట. ఇప్పటికిని వైదిక బ్రాహ్మణులు యజ్ఞాలలో మేకలను ఊపిరాడకుండా నవద్వారాలు బిగించి స్వాహా చేసి (చంపిఅనకూడదు పాపం వస్తుంది) అగ్నిలో వేల్చి (కాల్చి అనగూడదు) ప్రసాదముగా ఆకాలిన దాన్ని సేవింతురు. పాకం అనేది మనదేశములో ఒక సైన్సు, బ్రాహ్మలకు శాకములవంట పచ్చళ్ళపులుసు, పిండివంటలు బాగావచ్చును. తురకలకు మాంసం వంటలు బాగావచ్చును.

మనదేశంలో విందులు నానావిధాలుగా ఉండును. చెప్పేకూడానిందులేదు! ఈచిత్రప్రపంచంలో ఎక్కడైనా ఉందా. ధనిక క్షత్రియ వైశ్య శూద్రులు చస్తే బ్రాహ్మణసంతర్పణ దక్షిణ కొల్లలు గాడుండును. గతమాసం ఎవరో మార్వాడీ సేటు పట్నంలో చస్తే అతని తద్దినానికి గాను ౨౦ వేలు ఖర్చుపెట్టిరట. పిల్లరజాలులలో కల్లుసారాయిలేనిది తద్దినం కాదు. అది లేకుంటే ఉండటం తప్పు. పెండ్లింటియందు లేకుండునా రేపటికదా! నిషేక ముహూర్తానికి విందులు చేస్తారు. "సరిపోవునేవెయ్యొక శోభనంబుతో" అని శ్రీనాథుని సంతోషమును గర్భాదానపు విందు గురించి ఉల్లాసం ఎక్కువై ఒకపద్యం మల్లి పోయినాడు. ఎవరైనా నాల్లు కట్టుకొంటే విందట—అదివాస్తు శాంతియట. ప్రసవమైతే విందు. నామకరణానికి విందు, మొదటిసారి జుట్టుకత్తిరించితే విందు మొదటిసారి గడ్డంగొరిగించుకొంటే విందు—దానినే గోదానకర్మ అని అన్నారు పూర్వులు. పూర్వము గోలకొండ యువరాజు గడ్డం గొరిగించినప్పుడు ౨ లక్షల హొన్నులు వ్యయం చేసి జన్నాలు వేసియుండెనట! వడుగు, అక్షరాభ్యాసం, అన్నప్రాశనం, అయినప్పుడున్నూ ఉండే. ఇక స్త్రీలకు ప్రథమగర్భం, సీమంతం, మొదలైనవుండనే యున్నవి.

భారతదేశంలో పూర్వకాలంలో అనగా అశోక చంద్రగుప్తుల కాలమువరకు ఎటువంటివానికైనా భుక్తికి లోపం లేకుండెను. కర్వాతక్షామాలంటే క్షామాలు. ఇప్పుడు తిండికిసెలవు కావలెను. చిట్టీలు కావలెను. ఎక్కువతిండి చేత ఎక్కువ తింటే తొందరగా చస్తారు—మొగలాయిల దేశంలో అనేమంది జనులు చస్తారని ప్రతీతి—పైగా కోట్లకొలది జనులు రెండుపూటలా అన్నము కడుపునిండా పెట్టడమున్నూ దొరకలేదని ఆర్థికవేత్తలంటారు. అట్టి ఈదేశానికి యోగమిప్పుడు పట్టింది. కాని అపరిమితంగా రు హిందూస్థానంలో జనులు ఎక్కువ తింటున్నందున తిండికి కరువైనదని అన్నారు. ధరలు పెరిగినవి. రేషనింగ్ పెట్టినవి. బీద దేశంవారు ఎక్కువ ధరలు పెట్టి ఎక్కువ తింటున్నారంటే యెంతటి వెర్రి వెంగళప్పలైనా నమ్మరాదుమరి. కాని ప్రభువులే అన్నా చెల్లుతుంది లెండి. ప్రభువులేమైనా వంకరటింకరగా మాట్లాడితే ప్రజలువారిని విమర్శించే ధైర్యంలేక చాటుగా నవ్వుకుంటూరన్న మాట ప్రభువులకు ఈసంగతి తెలియదు.


పరిస్థితులిట్లుండగా హైద్రాబాదులో ౫౦కు పైకంటే ఎక్కువ మందికి విందు పెట్టితే జెయిల్! అని శాసించినారు. ఇది రాష్ట్రమంతటను రేషనింగ్ వ్యాపారానికి ప్రాతిపదికగా కనబడుతున్నది! అయితే ౫౦ మంది దాకనుండవచ్చునన్నారు. ఇరవైనాలుగన్నారు, ఒక్కొక్కడు అని అన్నారు. కావున ఒకడు విందు చేయతలచితే ఒకయింట్లో ౫౦ మందిని ఇంకో వీధియింట్లో ౫౦మందిని ఈ ప్రకారం గాను తనమేనకొందరిని తనకొలసు మేసరాంధరిని ఆహ్వానించి తిని పెట్టవచ్చునుకదా! లేదా వచ్చినవారు ౧ రూపాయి కట్టుకొని తినవలెనని నామకార్థంగా ఒక అణా వసూలు చేసినట్లు చేసి మరల లోలోన యిచ్చివేసి తింటిపెట్టితే అడ్డువచ్చునా? విందుకు ప్రతిఫలం పుచ్చుకోలేరు. కావున అది విందు కాదనేరమ. అట్టిదానికి ౫౦ మంది పోవచ్చునుకదా! తాలూకాస్థలాలలో ప్రజాహితసభలు జరిగితే చుట్టుపట్లవారు వస్తున్నారు. వస్తే వారెట్లు ఉపవాసము చచ్చిపోవాలెనా? లేక ఒక్కొక్కడు స్వయంపాకం చేసుకోవలెనా? లేక ౫౦ మంది లోగామాత్రమే పోవలెనా? తక్కినవారు ఉపవాసముండవలెనా? ఎంతమాత్రము లేదు. ఏ గ్రా...

ఇండియా ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూలు జాతులకు కొన్ని వేరుచేయుట

ఇండియా ప్రభుత్వోద్యోగాలలో షెడ్యూలు జాతులవారలకై కొన్నింటిని ప్రత్యేకించునట్లు చేయవలెనని, డాక్టరు అంబేడ్కర్ గారు చేసిన కృషి త్వరలో ఫలించనున్నట్లు "హిందుస్థాన్ టైమ్స్" పత్రికవారి ప్రత్యేక విలేఖరి క్రొత్తఢిల్లీనుండి ఆగస్టు ౪ తేదిన తెలిపినారు. ప్రభుత్వోద్యోగాలలో నూటికి ౧౨½ వంతున షెడ్యూలు జాతులకు ప్రత్యేకించవలెననవని డాక్టర్ అంబేడ్కర్ గారు కోరినారు. నూటికి ౫ వంతున ప్రత్యేకించుటకు ఇండియా ప్రభుత్వమువారు సంసిద్ధులైయున్నట్లున్నదని ఆవిలేఖరి వ్రాసినారు. ఈ రాయితీల వారల విద్య మున్నగు ఇతర సౌకర్యములను త్వరలోనే ప్రకటించగలరు. ఈ విషయమును ఇటీవలనే వైస్రాయి గారి కౌన్సిలులో చర్చించినట్లు కనిపించుచున్నది.

—— ——

మందిలో సభజరుగునో అప్పుడు ఒక్కొక్కరింటికి ౫౦ మందివంతున భాగించుకొంటే పోలీసువారి బాధతప్పుతుంది కదా! భోజనముకైనా కావలసినన్ని చిల్లులు సిద్ధంగా ఉంచవలసినది!



చందా వివరాలు
సంవత్సరము చందా 6 రూపాయలు
ఆరు నెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి కల్దారు
విడి ప్రతిక 0-1-6
పాత ప్రతిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No 28] Published on every Monday and Thursday Hyderabad Dn [12 — 1942

మళ్లీ ఆగస్టుప్రారంభ మయే నరికి అరెస్టుల పరంపర

(యు.ప్రె + అ.ప్రె.)

అహమ్మదాబాదు ఆగస్టు ౬.)

పోయినసోమవారం రేపు ఒకఊరేగింపులో పాల్గొనిన నేరమునకై జాముకు కలనాలుగు నెలల కఠిన కారాగారవాసశిక్షయు, రూ.౧౦౦ జుర్మానాయు, నానిని చెల్లించనిచో మరిరెండు నెలల కారాగారవాసశిక్షయు విధించబడినవి.

నాగపూరు, ఆగస్టు ౬

నిన్న భారతదేశరక్షణనిబంధనలలో ౧౨౯ నియమమనుసరించి నిన్నమొన్నటివరకు అరెస్టుచేయబడెను. దీనితో పోయిన నాలుగైదు రోజులలో మొత్తము ౩౦ అరెస్టులైనవి.

క్రొత్తఢిల్లీ, ఆగస్టు ౬

నేషనలయము పార్లమెంటువీధిలో మంచిదుస్తులు ధరించిన ఒక యువకుడు కనిపించగా, అతని జేబులు తప్పియుండెను. అక్కడి పోలీసువాడు అతనిమీద అనుమానించి అతనిని ప్రశ్నించెను అంతలో కొన్నిసంఖ్యలు గజిబిగెను. యువకుడు పారిపోయెను. అతనిని సాధారణవేషములోనున్న పోలీసులు వెంటతరిమి పట్టుకొనిరి. అతనివద్ద రెండు నింపియున్న రివాల్వరులును, కొన్ని తోటాలును కలవని చెప్పబడినవి. ఆయువకుని పోలీసువారి అధీనములోనుంచి ఆయుధాల శాసనము ననుసరించి అతనిపై అభియోగము జరుపుటకు ఆలోచించుచున్నారు.

మధుర, ఆగస్టు ౬

భారతదేశరక్షణ నియమముల ననుసరించి సభలను, ఊరేగింపులను నిషేధించు ఆజ్ఞలు ఇదివరకే చేయబడియుండినను, వాటికి విరుద్ధముగా కొందరు కాంగ్రెసువారు మధుర, రామనాథపురం జిల్లాలవారలు నిన్న సాయంకాలము హాల్స్‌పార్కులో సమావేశమైరి. పోలీసు అధికారులు సాయుధులైన రిజర్వుపోలీసులతో వెంటనేవచ్చి ఆసభను అల్లరి కాకుండ చెదరగొట్టిరి. ఆసాయుధులైనపోలీసులు సాయంకాలము కొన్నిగంటలవరకు పట్టణములో గస్తుతిరిగిరి. అల్లరియేమియు జరుగలేదు.

బెల్గాం, ఆగస్టు ౬

రెండువందలమంది ఖైదుబండ్లను ధాన్యమునింపుకొని పోవుచుండగా బెల్గాం, ఈసూరుల మధ్యన కొంతరు సాయుధులు వచ్చి దోచుకొనిపోయిరి.

ఇంతవరకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుచున్నట్లు చెప్పబడిన చిక్కోడితాలూకా కాంగ్రెసు సమితి సెక్రటరు ఆగుసిద్ధగౌడు పాటిలునను, కామే వానికి చెందిన మరియొకపురుషుని అరెస్టుచేయబడినారు.

హిరెబాగ్‌వాడిలో కిట్టూరులోను, బెల్గాముబాగేవాడిలోను ప్రాథమిక పాఠశాలభవనములు తగులబెట్టబడినవి.

షోలాపూరు, ఆగస్టు ౬

కొందరు సాయుధులు యిక్కడినుండి పండర్పూరుకు తీసుకొనిపోవుచుండిన కొన్ని బట్టలబేలులను దోచుకొనిపోయినారు.

మీరటు, ఆగస్టు ౬

ప్రత్యేకమైన అనుమతిపొందనిదే ఊరేగింపులనుగాని, డెమాన్‌స్ట్రేషనులనుగాని మీరటుపట్టణము గుండాను కంటోన్మెంటుగుండాను జరుపరాదని యు, విశ్వాసపాత్రములైన పనులకుదప్ప మరిదేనికిగాని తుపాకులను, లాఠీలను, దండములను, కత్తులను, హాకీకట్టెలను, మరియేయాయుధములనైననుగాని ధరించినవారలు అయిదుగురికంటె ఎక్కువమంది ఒకటిగాకూడి తిరుగరాదని మీరటు మేజిస్ట్రేటుగారు ఒకఆజ్ఞను జారీచేసినారు.

అలహాబాదు, ఆగస్టు ౬

పోయిన ౨౪గంటలలో ఇక్కడపోలీసులు చాలా చోట్ల అనేక ప్రదేశములందు సోదాలు చేసి ౧౩మంది అరెస్టుచేసిరి. అరెస్టుచేయబడిన వారలను భారతదేశరక్షణ నియమాలలో ౧౨౯ నియమము ననుసరించి నిర్బంధములోనుంచినారు.

అలహాబాదు, ఆగస్టు ౬

శుక్రవారమునాడు ఇక్కడ మరి నాలుగు అరెస్టులు చేయబడినవి. ఇంతవరకు అరెస్టు అయిన ౧౭మందియు భారతదేశరక్షణ నియమాలలో ౧౨౯నియమము ననుసరించి విచారణలేకుండ నిర్బంధమందుంచబడి యున్నారు.

మీరటు ఆగస్టు ౬

భారతదేశరక్షణ నియమాలలో ౧౨౯ నియమమునననుసరించి పోలీసులు డాక్టర్ జాకెషర్‌గా

ప్రజల ఆహారరక్షణకై అమెరికనుసేన శ్రద్ధ

కలకత్తా, ఆగస్టు౭

పూర్వఆసాంప్రదేశములో అమెరికా సంయుక్తరాష్ట్రసేనయొక్క అధికారులు తమసేనలకు అక్కడి సాధారణజనులకు అవసరములని ఎంచబడు ఆహారములనుగాని, బట్టలనుగాని కొనవలదని ఆజ్ఞచేసినట్లు అస్సాంలోని మార్జరీటానుండి ఒకవార్త వచ్చినది (యు-ప్రె)

మన్‌చలీ

నిషాత్ టాకీలో ఇది ప్రారంభమైనది. రమోలా కథానాయిక, రమోలా పేరు చెప్పితేచాలు ఈ టాకీ చాలాఆనందదాయకమైనదని ఎవరైనా చెప్పగలరు. రమోలాసంగీతములో కరుణరసపొందినది. ఆభినయములో నాకీతా రాత్రి కన్యలలోకి చాచారి అయినది. హాస్యముటాకీ. అరుదుగా సిద్ధమౌతున్నవి. ఈమన్‌చలిటాకీ హాస్యరస ప్రధానమైనట్టిది. అది ఉదాత్తమైనహాస్యము. తక్కిన పాత్రధారులలో ప్రధాననాయకుడేకాక నత్తివానిపాత్రనుధరించినవాడున్నూ హాస్యాన్ని పోషించుటకు చాల సహాయపడినాడు. కథఅంత పేలవికాదు. ఎక్కువ పాత్రలు లేవు ఆవర్ణనుతో మాపిన కథయగుట చేతకూడ ఈటాకీ చూడదగినదగుచున్నది.

రిసినరునలుగురిని నగరములో నానాప్రదేశముల నుండి అరెస్టుచేసినారు.

ధన్బాదు, ఆగస్టు ౬

ఇక్కడిఅధికారులు భారతదేశరక్షణనియమాలలో౫౬నియమము ననుసరించి ధన్బాదుసబ్డివిజనులో ఎక్కడగాని సభలనుగాని ఊరేగింపులుగాని రెండునెలలకాలము జరుపరాదను ఆజ్ఞను చాటింపుచేసినారు.

లాహోరు, ఆగస్టు ౬

లాహోరుపుర పాలక సంఘాధికారమునకులోబడిన ప్రదేశములో ఆగస్టు ౬ మరియు ౯ తేదీలలో అభ్యంతరకరమైన ప్రతికూలమైన సభలు, ఊరేగింపులను జరుగరాదని లాహోరుజిల్లా మేజిస్ట్రేటు ఒకఆజ్ఞను జారీచేసినాడు.

కాంగ్రెసు విప్లవకారులకు ప్రోత్సాహమీయుము

బ్రిటిషు మత ప్రచారకులకు అమెరీ గారి సమాధానం

జిన్నా, రాజగోపాలాచారిగారలు గాంధిగారిని కలిసిమాట్లాడుటకు సౌకర్యము కలిగించెదరా యని బ్రిటిషు పార్లమెంటు కామన్సు సభలో ఒక సభ్యుడు అడిగినప్రశ్నకు అమెరీగారు గాంధిగారిని గాని కాంగ్రెసునాయకులనుగాని చూడనిచ్చుపద్ధతిని ఇండియాప్రభుత్వమువారు పెట్టుకొనలేదనిరి- తక్కినవాయకు లందరితోను కలిసి మాట్లాడవచ్చుననిరి.

లేబరుపార్టీకిచెందిన పి.స్మిత్ గారు భారతీయ నాయకులు ఒకచోట కలిసి ఆలోచించవలేనని అమెరీగారు చెప్పియుండగా, ఆనాయకులలో కొందరు జైళ్లలోనుండగా అదెట్లు సాధ్యమగుననియు, ఆసంభాషణలకైనను వారలను విడుదలచేసెదరా యనియు అడిగిరి- రాజ్యాంగవిరుద్ధములైన చర్యలకుపూనుకొనని నాయకులందరును ఒకచోటకలిసి ఆలోచించుటకు అవకాశమున్నదని అమెరీగారుచెప్పిరి. రాజగోపాలాచారిగారు మున్నుగువారలు కాంగ్రెసునాయకులతో కలిసి సంభాషించినచో లంగకలకష్టమేమి,అని సోరెన్సన్ గారు అడిగిరి. అమెరీగారిందుకు సమాధానమిచ్చుచు రాజ్యాంగబద్ధములైన పద్ధతులను విడనాడినవారలను ప్రోత్సహించుట హానికరమని ఇండియా ప్రభుత్వమువారి అభిప్రాయమనిరి.

హైద్రాబాదు రేడియో

తెలుగుకార్యక్రమము

శనివారము ౮ వ తేదీ ౧౩౫౧ ఆగస్టు ౯న తేది రాత్రి యుద్ధవార్తలు కావ్యగానం శ్రీకొండవల్లి లక్ష్మీరంజనంగారు, మంగళవారము ౧౧వ తేదీ ౧౩౫౧ ౧౧వ ఆగస్టు రాత్రి యుద్ధవార్తలు సారస్వతాదర్శములు శ్రీ చిదిరమఠం వీరభద్రశర్మగారు.

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn. Editor S. Prathap Reddy, B.A., B.L.